# జనరల్ సైన్స్

1. కిందివాటిలో ఏ దృష్టిలోపాన్ని సరిచేయడానికి పుటాకార కటకాన్ని ఉపయోగిస్తారు?

ఎ) అస్టిగ్మాటిజమ్ బి) మయోపియా సి) హైపర్ మెట్రోపియా డి) కాటరాక్ట్

2. చర్మంపై సూదులు గుచ్చి చేసే వైద్య చికిత్సా విధానాన్ని ఏమంటారు?

ఎ) ఆక్యుపంక్చర్ బి) ఆక్యులోపంక్చర్ సి) ఆప్తాల్మిక్ పంక్చర్ డి) డెర్మటైటిస్

3. కంటిని దానం చేసేవారి కంటిలోని ఏ భాగాన్ని గ్రహీతలకు ఉపయోగిస్తారు?

ఎ) రెటీనా బి) కూటకం సి) కార్నియా డి) లెన్స్

4. మృదులాస్థిలో ఏ ప్రోటీన్ ఉంటుంది?

ఎ) కొల్లాజెన్ బి) కెరోటిన్ సి) అల్బుమిన్ డి) కాండ్రిన్

5. కిందివాటిలో కండర సంకోచానికి ఉపయోగపడే మూలకాలు ఏవి?

1) పొటాషియం 2) కాల్షియం 3) సోడియం

ఎ) 1, 3 బి) 1, 2 సి) 2, 3 డి) 2 మాత్రమే

6. మానవ శరీరంలో అతిపెద్ద గ్రంథి ఏది?

ఎ) పిట్యూటరీ గ్రంథి బి) కాలేయం సి) థైరాయిడ్ డి) ప్లీహం

7. కిందివాటిలో కేంద్రకాన్ని కలిగి ఉండే ఎర్ర రక్తకణాలున్న జీవులు?

1) ఒంటె 2) లామా 3) ఏనుగు 4) జింక

ఎ) 1, 2 బి) 3, 4 సి) 1, 2, 3 డి) 1, 2, 3, 4

8. ఏటా మలేరియా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

ఎ) ఆగస్టు 29 బి) జులై 29 సి) ఆగస్టు 20 డి) ఆగస్టు 28

9. ప్రోటీన్ల తయారీలో మొత్తం ఎన్ని అమైనో ఆమ్లాలు పాల్గొంటాయి?

ఎ) 10 బి) 20 సి) 12 డి) 24

10. జీవితాంతం నీరు తాగని జీవి ఏది?

ఎ) లెపిస్మా బి) లామా సి) గోల్డెన్ ఫిష్ డి) గబ్బిలం

11. అతిపెద్ద మెదడున్న జంతువు?

ఎ) ఏనుగు బి) ధ్రువపు ఎలుగుబంటి సి) మానవుడు డి) నీలి తిమింగలం

12. కిందివాటిలో పాలలో లేని విటమిన్?

ఎ) విటమిన్ ఎ బి) విటమిన్ బి సి) విటమిన్ సి డి) పైవేవీ కావు

13. గుండె నుంచి మూత్రపిండాలకు రక్తాన్ని తీసుకొచ్చే రక్తనాళం?

ఎ) వృక్కసిర బి) వృక్క ధమని సి) పుపుససిర డి) పుపుస ధమని

14. నెఫ్రాన్ లేదా మూత్ర నాళికలో తలపిన్నులా 'U' ఆకారంలో ఉండే భాగం ఏది?

ఎ) బౌమన్ గుళిక బి) హెన్లీ శిక్యం సి) వృక్క గ్రంథి డి) వృక్క నాళం

15. కృత్రిమ మూత్రపిండాలను మొదటిసారిగా ప్రవేశపెట్టిన శాస్త్రవేత్త ఎవరు?

ఎ) విలియం జె కాంప్ బి) విలియం హెన్రీ

సి) విలియం బ్రౌన్ డి) విలియం జె కాఫ్

**16.** ఏ పదార్థాలు చేరడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు (కిడ్నీ స్టోన్స్) ఏర్పడతాయి?

1) కాల్షియం ఆక్సలేట్ 2) కాల్షియం ఫాస్ఫేట్ 3) యూరిక్ ఆమ్లం

ఎ) 1, 2 బి) 1, 3 సి) 2, 3 డి) 1, 2, 3

**17.** ప్లనేరియా జీవుల్లో విసర్జక అవయవాలు ఏవి?

ఎ) సంకోచ రిక్తికలు బి) మాల్ఫీజియన్ గుళికలు

సి) జ్వాలా కణాలు డి) వృక్కాలు

**18.** ప్రవాళాల శరీరం ఏ పదార్థంతో నిర్మితమై ఉంటుంది?

ఎ) సోడియం నైట్రేట్ బి) కాల్షియం నైట్రేట్

సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం హైడ్రాక్సైడ్

**19.** జల ప్రసరణ వ్యవస్థను కలిగి ఉండటం ఏ జీవుల ప్రధాన లక్షణం?

ఎ) ఇఖైనోడర్మేటా బి) మొలస్కా సి) ఆర్థ్రోపోడా డి) చేపలు

**20.** కిందివాటిలో గుడ్లు పెట్టే క్షీరదం ఏది?

ఎ) బీవర్ బి) డాల్ఫిన్ సి) డక్ బిల్డ్ ప్లాటిపస్ డి) అపోజం

**21.** శ్రేష్టమైన తోలునిచ్చే గొర్రె జాతి ఏది?

ఎ) ఆంకన్ బ్రీడ్ బి) అంగోరా సి) కారాకుల్ డి) హోల్‌స్టీన్

**22.** ఒక శైవలం, ఒక శిలీంధ్రం కలిసి సహజీవనం చేస్తూ ఏర్పరిచే సంక్లిష్ట జీవులను ఏమంటారు?

ఎ) లైకెన్లు బి) సయనిన్లు సి) ఫైటాన్లు డి) మైకాన్లు

**23.** వేటిని 'వృక్ష ఉభయజీవులు' అంటారు?

ఎ) లైకెన్లు బి) బ్రయోఫైట్లు సి) టెరిడోఫైట్లు డి) జిమ్నోగాములు

**24.** జీవితకాలంలో ఒకసారి మాత్రమే పూలనిచ్చే మొక్కలను ఏమంటారు?

ఎ) మోనోజెనిక్ బి) మోనోమార్ఫిక్

సి) మోనోకార్పిక్ డి) మోనోగామిక్

**25.** 'ఆంథాలజీ' వేటిని అధ్యయనం చేసే శాస్త్రం?

ఎ) పండ్లు బి) పుష్పాలు సి) కూరగాయలు డి) పక్షులు

**26.** టమోటాలో ఎరుపు వర్ణానికి కారణమైన వర్ణకం ఏది?

ఎ) లైకోపీన్ బి) ఆంథోసైనిన్ సి) కెరోటిన్ డి) జాంథోఫిల్

**27.** అనృత ఫలాలు ఎందులో కనిపిస్తాయి?

ఎ) ఆపిల్ బి) మామిడి సి) జామ డి) కొబ్బరి

**28.** గాలి ద్వారా పరాగ సంపర్కాన్ని జరుపుకునే మొక్కలకు ఉదాహరణ?

ఎ) వాలిస్‌నేరియా బి) వరి సి) గులాబి డి) బిగోనియా

**29.** నత్తల ద్వారా జరిగే పరాగ సంపర్కాన్ని ఏమంటారు?

ఎ) ఆర్నిథోఫిలీ బి) మెలకోఫిలీ సి) ఎంటమోఫిలీ డి) కైరోప్టెరోఫిలీ

**30.** కింది ఏ మూలకం కేంద్రకామ్లాల్లో కనిపిస్తుంది?

ఎ) ఫాస్ఫరస్ బి) పొటాషియం

సి) కాల్షియం డి) మెగ్నీషియం

**31.** ద్విదళబీజ కలుపు మొక్కలను నాశనం చేసే ఆక్సిన్?

ఎ) ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం
బి) 2, 4 డైక్లోరో ఫినాక్సి ఎసిటిక్ ఆమ్లం
సి) నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం
డి) ఇండోల్ బ్యుటైరిక్ ఆమ్లం

**32.** ఏకైక వాయురూప ఫైటో హార్మోన్‌గా ప్రసిద్ధి చెందింది ఏది?

ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్ సి) అబ్‌సైసిక్ ఆమ్లం డి) ఇథిలీన్

**33.** మొక్కలకు వచ్చే తెగుళ్లు లేదా వ్యాధుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

ఎ) ఫైటో ఫిజియాలజీ బి) ఫైటో పెథాలజీ సి) ఫైటో డైవర్సిటీ డి) ఫైటో కెమిస్ట్రీ

**34.** మొక్కల్లో ఏర్పడే ద్వితీయ జీవక్రియా ఉత్పన్నాలు?

1) ఆల్కలాయిడ్‌లు 2) టానిన్లు 3) రెసిన్లు

ఎ) 1, 2, 3 బి) 1, 2 సి) 2, 3 డి) 1, 3

**35.** ఏ ప్రక్రియ ద్వారా మొక్కలు ఆక్సిజన్‌ను తయారు చేసుకుంటాయి?

ఎ) శ్వాసక్రియ
బి) నత్రజని స్థాపన
సి) బాష్పోత్సేకం
డి) కిరణజన్య సంయోగక్రియ

**36.** అందరికీ 'ఎనర్జీ కరెన్సీ'గా తెలిసిన పదార్థం ఏది?

ఎ) ATP బి) $NADH + H^+$ సి) DNA డి) $FADH_2$

**37.** కిందివాటిలో శ్వాసించే వేళ్లున్న మొక్క ?

ఎ) రైజోఫోరా బి) అవిసీనియా సి) జస్సియా డి) పైవన్నీ

**38.** వృక్ష రాజ్యంలో అతిపెద్ద కణం ఏది?

ఎ) సైకస్ అండం బి) పైనస్ అండం సి) సైకస్ శంకువు డి) కొబ్బరి ఫలం

**39.** శాఖీయ కణాల్లో జరిగే కణవిభజన ఏ రకానికి చెందింది?

ఎ) క్షయకరణ విభజన బి) మియాసిస్ సి) సమవిభజన డి) క్షీణవిభజన

**40.** ఏ కణాంగాన్ని 'కిచెన్ హౌస్ ఆఫ్ సెల్స్' అంటారు?

ఎ) క్లోరోప్లాస్ట్
బి) మైటోకాండ్రియా
సి) రైబోసోమ్‌లు
డి) గాల్జీ సంక్లిష్టం

**జవాబులు**

**1–బి; 2–ఎ; 3–సి; 4–డి; 5–బి; 6–బి; 7–ఎ ; 8–సి; 9–బి; 10–ఎ; 11–డి ; 12–సి; 13–బి; 14–బి; 15–డి; 16–డి; 17–సి; 18–సి; 19–ఎ; 20–సి; 21–సి; 22–ఎ; 23–బి; 24–సి; 25–బి; 26–ఎ; 27–ఎ; 28–బి; 29–బి; 30–ఎ; 31–బి; 32–డి; 33–బి; 34–ఎ; 35–డి; 36–ఎ; 37–డి; 38–ఎ; 39–సి; 40–ఎ.**

రచయిత: ***కొర్లాం సాయి వెంకటేష్***